క్లుప్తంగా

ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శిగా మొగిలి



కేసముద్రం: ఎంసీపీఐ అనుబంధ ఏఐసీటీయూ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా కేసముద్రంవిలేజ్‌కి చెందిన మర్రిపెల్లి మొగిలి ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షురాలిగా ఇరుప ప్రియాంక, ఉపాధ్యక్షులు జాటోత్ బిచ్యానాయక్, శివనాగుల శ్రీను, సహాయ కార్యదర్శులుగా ఆరిద్రపు యాదమ్మ, బానోతు సుకిని, కార్యవర్గ సభ్యులుగా చందు, ఈరు, వాంకుడోతు మొగిలి, కేశ్యా, కిషన్, స్వామి, శ్రీను, బోడ శంకర్, లక్ష్మణ్‌లు ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన



నర్సింహులపేట: విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని తొర్రూరు సివిల్ జడ్జి ఎం.సరిత అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై మాలోతు సురేష్, ప్రిన్సిపాల్ శేఖర్, అడ్వకేట్లు, గౌస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పురస్కారం అందజేత



మరిపెడ: మరిపెడ జెడ్పీహైస్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న బొమ్మెర స్వప్న రాష్ట్రస్థాయి సావిత్రిబాయిపూలే పురస్కారం అందుకుంది. బీసీ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించిన నిర్వాహకులు ఈనెల 3న హైదరాబాద్‌లో మంత్రి సీతక్క చేతుల మీదుగా మెడల్, సర్టిఫికెట్‌తో సత్కరించారు. శనివారం ఉపాధ్యాయులు సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బయగాని రామ్మోహన్, దేవుల, నెహ్రూ, ప్రకాశ్, శౌరీ, రమేష్‌రెడ్డి, ప్రసాదరావు పాల్గొన్నారు.

'సెంట్రల్ స్కీం అని చెప్పడం సరికాదు'



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో శనివారం సమగ్రశిక్ష ఉద్యోగులు మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష అధ్యక్షుడు మహంకాళీ వీరన్న మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ పరిధి కాదు, సెంట్రల్ స్కీం అని సీఎం చెప్పడం సరికాదన్నారు. కార్యక్రమంలో కేజీబీవీల నాయకురాలు సరస్వతి, సుమలత, మున్ని, భాస్కర్‌రావు, నవీన్ పాల్గొన్నారు.

విద్యావంతుల గ్రామంగా తీర్చిదిద్దుతాం..



తొర్రూరు రూరల్: జిల్లాలోనే చెర్లపాలెంను విద్యావంతుల గ్రామంగా తీర్చిదిద్దుతామని ఎన్ఆర్ఐ డాక్టర్ హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చెర్లపాలెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డితో కలిసి నిర్వహించారు. కౌన్సిలర్ తూనం రోజా, యూత్ కాంగ్రెస్ నాయకుడు తూనం శ్రావణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, రామచంద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్టు

కేసముద్రం: మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కనున్న షాపుల వద్ద దౌర్జన్యం చేస్తూ, బయభ్రాంతులకు గురిచేస్తున్న గిర్నితండాకు చెందిన ఆంగోత్ హరీశ్ అనే వ్యక్తిని శనివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మురళీధర్‌రాజు తెలిపారు.

నేడు విద్యుత్ బంద్

మరిపెడ రూరల్: మండలంలోని గిరిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి గ్రామాల్లోని నేడు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలు వరకు విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ అజయ్ శనివారం కోరారు.

మారుతున్న జీవన విధానం

- పూర్వం చేదబావులు, చేతిపంపులు
- ప్రస్తుతం ఫిల్టర్ వాటర్
- కాలానికి తగ్గట్టుగా మారుతున్న ప్రజల అలవాట్లు
- చేదబావి నీరే అమృతం అంటున్న పెద్దలు



కనుమరుగవుతున్న చేతి పంపు



ఒకప్పటి చేదబావి

పెద్దవంగర: పూర్వం తాగునీటి కోసం ప్రజలు దిగుడు బావులు, చేదుడు బావులను ఆశ్రయించేవారు. ఉదయం లేవగానే బిందెలు చేతపట్టి ఊరు చివరన ఉన్న బావుల వద్దకు వెళ్లి స్వయంగా నీటిని చేదుకొని రావడం అప్పట్లో దినచర్యగా ఉండేది. ఇలా చేస్తు ఉండడం వల్ల ఒకింత ఆరోగ్యానికి మేలు చేకూర్చేవి. బావి నీటిని బొకెట్లతో తాడు సాయంతో చేదడం భుజాన బిందెను మోయడం ఇదే పెద్ద వ్యాయామం. బావుల వద్ద సంబంధ బాంధవ్యాలు కూడా పెరిగేవి. ఒకరి కష్ట సుఖాలను ఒకరితో చెప్పుకునేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. చేతి పంపులు ఉన్న రోజుల్లో కొంత వరకు మాటామంతీ కలిసేది. ప్రస్తుతం ఇంటికే వాటర్ సప్లయ్ అవుతుండడంతో ఆ పరిస్థితి కనుమరుగైంది.

కాలం మారింది..

దిగుడు బావులు, చేదుడు బావులను వెక్కిరిస్తూ చేతిపంపులు వచ్చాయి. అవి కూడా మంచినీటి బోర్లే కానీ బావులవలే అవి కూడా ఊరి చివరలోనే ఉండడంతో ప్రజలు అంతా దూరం వెళ్లి బోరింగ్ నీరు తెచ్చుకునేవారు. పైగా ప్రతి పంపునీరు సురక్షితమైన నీరు కావడంతో ప్రజలకు అప్పట్లో వ్యాధులు వచ్చేవి కావు.

అంతుచిక్కని వ్యాధులు

కాలానికి తగ్గట్టుగా ప్రజలు అలవాట్లను మార్చుకుంటున్నారు. పూర్వ కాలంలో పొద్దునే లేచి ఇంటిముందు ఊడ్చి, కల్లాపి చల్లేవారు. బకెటు సాయంతో బావిలో నీటిని తోడేవారు. ఇంటి పనులు పూర్తి చేసుకొని వ్యవసాయ పనులకు వెళ్లేవారు. శారీరకంగా శ్రమించే వారు దీంతో ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. ప్రస్తుత కాలంలో వైద్యులకే అంతు చిక్కని వ్యాధులు ప్రబలుతున్నాయని పెద్దలు పేర్కొంటున్నారు.

హైటెక్ యుగమే..

కాలం ఎంతా మారింది అంటే ఈ ఆధునిక యుగంలో ప్రజలంతా ఫిల్టర్ వాటర్ వైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో బావులు, చేతి పంపులు వద్దకు వెళ్లి నీరు తెచ్చుకునే వారు కరువయ్యారు. ఫిల్టర్ వాటర్ ప్లాంట్లు ఏర్పడ్డాయి. ఆటోల్లో ఇంటి వద్దకే వచ్చి నీటి క్యాన్లను డెలివరీ ఇస్తుండడంతో ప్రజలు ఫిల్టర్ వాటర్‌కు బాగా అలవాటు పడ్డారు. రాబోయే రోజుల్లో ఇంకెన్ని మార్పులు వస్తాయో చూడాలి.

వ్యాయామంతోనే ఆరోగ్యం..



అప్పట్లో గ్రామ శివారులోని ఉన్న వావి వద్దకు వెళ్లి నీరు తెచ్చుకునేవారు. ఉదయాన్నే కాలినడకన బావుల వద్దకు వెళ్లి నీరు తేవడంతో వ్యాయామంతోపాటు ఆరోగ్యం కూడా బాగుండేది. ఇంటింటికీ చేదబావి ఉండేది. ప్రస్తుతం చేదుడు బావులు వాడకం లేక పోవడంతో కనుమరుగయ్యాయి. బావి నీరు ఎంతో రుచిగా ఉండేది.

- బొమ్మెరబోయిన రాజు, అవుతాపురం

కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలి



ప్రస్తుతం ఫిల్టర్ వాడకం బాగా పెరిగింది. కొన్ని ప్లాంట్లలో పూర్తి స్థాయిలో నీళ్ల ఫిల్టర్ చేయకపోవడంతో ఆ నీరు తాగిన వారికి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజలకు ఫిల్టర్ వాటర్ మినహా మరే ప్రయత్నం కనిపించడం లేదు. ప్రతిరోజు నీటిని కాచి వడబోసి తాగితే ఆరోగ్యంగా ఉంటాం.

- రాజ్‌కుమార్, వైద్యుడు, వద్దెకొత్తపల్లి

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- ఎమ్మెల్యే మురళీనాయక్



కేసముద్రం: మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలందరికీ అందిస్తుందని ఎమ్మెల్యే భుక్య మురళీనాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం బేరువాడ గ్రామంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎంపీడీఓ క్రాంతి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

గూడూరు: తెలంగాణ గ్రామీణ అభివృద్ధితోపాటు ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని మచ్చర్లలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో 108, 102 అంబులెన్స్ వాహనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ మెజార్టీతో తనను గెలిపించినట్లుగానే రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న, బీరం శ్రీపాల్‌రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, అర్రెం వీరస్వామి, కొట్టెం ముఖర్జీ, చీకటి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

నెల్లికుదురు: ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామ రెవెన్యూ పరిధిలోని 130 సర్వేనంబర్‌లో సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు అందించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బైరు శ్రీనివాస్, సుందర్ నాయక్, దేశ్యానాయక్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పీఏసీఎస్ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న రైతులు

గార్ల: గార్ల పీఏసీఎస్ కార్యాలయం నుంచి ముల్కనూరును విడదీసి, ముల్కనూరుకు ప్రత్యేక పీఏసీఎస్ కార్యాలయంను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం ముల్కనూరు రైతులు మహబూబాబాద్ జిల్లా కోఆపరేటివ్ అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. రైతులు ఎరువుల బస్తాలకు గార్ల పీఏసీఎస్ కార్యాలయంకు వెళ్లాలంటే 12కిలోమీటర్లు దూరం ఉందన్నారు. ఎరువుల బస్తా ఒక్కోదానికి కిరాయి రూ.40 చెల్లిస్తూ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, రామారావు, కోటేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్లు ఎస్.శ్రీనివాస్, వై.వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దుర్గేష్



మాట్లాడుతున్న నీలం దుర్గేష్

కురవి: ముదిరాజ్ కులస్తులు ఐక్యమత్యంతో ఉండి రాజకీయంగా ఎదగాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ కులాల్లో అధికంగా ఉన్న ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా ఉండి ఎదగాలని తెలిపారు. భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటల కట్టలు తెగిపోయి చేప పిల్లలు వరదలో కొట్టుకపోయాయని తెలిపారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏలోకి మార్చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యసహకార సొసైటీ తాత్కాలిక అధ్యక్షుడు కొత్తూరు రమేశ్, జిల్లా కార్యదర్శులు పిట్టల ధనుంజయ్, ఎదరబోయిన సూరయ్య, నాయకులు ఎడెల్లి యాకయ్య, రొయ్యల నాగేశ్వర్‌రావు, కొణతం చిన్న సంత్యం, కరుణాకర్, పంజా వెంకన్న, పేర్ల గణేష్, ఉపేందర్, శ్రీను పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్య తీసుకోవాలి

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ బీమానాయక్ డిమాండ్ చేశాడు. ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా బీమానాయక్ మాట్లాడుతూ.. మానుకోటలో 107 సర్వే నంబర్‌లోని కోట్ల విలువ చేసే భూమి కబ్జాకు గురి అయిందని, దానిని వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశాడు. సర్వే నంబర్ 110, 106లో ఉన్న గ్రీన్‌ల్యాండ్‌లు కబ్జాకు గురైందన్నారు. కబ్జా భూములు స్వాధీనం చేసుకోకుంటే సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు విష్ణు, మంగిలాల్, శివవర్మ, రాందాస్ పాల్గొన్నారు.

ఆలస్యంగా విగ్రహాల ఆవిష్కరణ

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని పాతబజార్‌లో కొమురం భీం, స్వామి వివేకానంద విగ్రహాల ఆవిష్కరణ గతంలో పలుమార్లు వాయిదా పడింది. మళ్లీ వాయిదా వేసే కుట్రలు చేస్తున్నారనే భావనతో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో విగ్రహాల ఎదుట శనివారం ఆందోళన చేశారు. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ వస్తున్నారని ఆవిష్కరణ కార్యక్రమం ఉందని తెలియజేయడంతో ఆందోళన విరమించారు. ఉదయం 9గంటలకు ప్రారంభం కావాల్సిన కార్యక్రమం మధ్యాహ్నం 1గంట తర్వాత ఆవిష్కరించారు. బీమానాయక్, నాయకులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం పనులు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామ శ్రీరామ ఆలయం వద్ద కల్యాణ మండపం నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోతు రాజునాయక్, ఆలయ చైర్మన్ రాంశెట్టి వీరేందర్, ప్రధాన కార్యదర్శి పద్మం ఉపేంద్రమ్మ, కోశాధికారి చిట్టిమల్ల శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేల్పుల విష్ణువర్ధన్, సభ్యులు పాల్గొన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న రేషపల్లి నవీన్

మహబూబాబాద్ రూరల్: సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంకాయలపాటి జక్కరయ్య అన్నారు. కార్మికుల అర్థనగ్న నిరవధిక సమ్మె శనివారం నాటికి నాల్గో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా సమ్మెను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి రేట్ల జీఓను అమలు చేయని పక్షంలో ఈనెల 6వ తేదీన చలో కలెక్టరేట్ ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, వెంకన్న, తిరుపతి, రవి, భూమయ్య, లింగయ్య, సాయి, అశోక్, సురేష్, సరిత, సందీప్, రంజిత్, శోభన్, మహేందర్ పాల్గొన్నారు.

కేసముద్రం: సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశాడు. శనివారం తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చొప్పరి శేఖర్, మడత నారాయణ, దాసరి సాయిలు, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



పట్టాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

మహబూబాబాద్ రూరల్: ధనుర్మాస వ్రత మహోత్సవ పూజా వేడుకల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేణుగోపాల స్వామివారి దేవాలయంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని శనివారం కనులపండువగా నిర్వహించారు. ఇందులో భాగంగా అర్చకులు శ్రీమాన్ భాగవతుల వంశీకృష్ణమాచార్యస్వామి, సత్యం గౌతమ్ మహారాజ్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం జరిపి భక్తులకు కనులవిందు గావిస్తూ మహా సామ్రాజ్య పట్టాభిషేకం జరిపారు. శ్రీరామ మూలమంత్ర హోమం, 108 కళశాలతో శ్రీరాములవారికి మహాకుంభ తిరుమంజన ఉత్సవం, ప్రత్యేక అర్చనల ఆరగింపులు, ప్రత్యేక పూజలను నిర్వహించారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సోమ గోవర్ధన్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, సత్యనారాయణరెడ్డి, కృష్ణవేణి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని మంద కొమురమ్మ నగర్ కాలనీలో లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ పీరయ్య మాదిగ, ఎండీ.పాషా, అబ్బూరి వినోద్ రెడ్డి, చలగోల వెంకన్న, మంజుల, భూక్యా వెంకన్న, జెరిపోతుల నారాయణ పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

గూడూరు: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా రైతులు ముఖ్యంగా వరి నారు మడులు, మొక్కజొన్న పంటలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల వ్యవసాయ అధికారి ఎండి.అబ్దుల్‌మాలిక్ అన్నారు. మండలంలోని మట్టెవాడ శివారు దొరవారితిమ్మాపురంలో శనివారం వరినాడు మడులను, మొక్కజొన్న పంటలను ఏఓ పరిశీలించారు. మొక్కజొన్న పంటను కత్తెర పురుగు ఆశించినట్లయితే ఎకరాకు 10 చొప్పున లింగ నిర్ధారక బుట్టలను అమర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇసుక డంప్‌ల సీజ్

మరిపెడ రూరల్: ఇసుక అక్రమంగా నిల్వ చేసిన, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ సైదులు, ఎస్సై సతీష్ హెచ్చరించారు. మండలంలోని అజ్మీరతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఆనకట్టతండాలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 115 ట్రక్కుల ఇసుకను శనివారం సీజ్ చేశారు.

మాంజా పతంగులు విక్రయించొద్దు

మరిపెడ: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని పలు పతంగులు అమ్మె దుకాణాలను మరిపెడ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిషేధిత చైనా మాంజా పతంగులు విక్రయించవద్దన్నారు. ఆయనతోపాటు ఎస్సై బొలగం సతీష్ తదితరులున్నారు.

స్నాక్స్ అందజేత

మహబూబాబాద్ అర్బన్: పేద పిల్లలకు ఆకలి తీరిస్తే పదింతల మేలు జరుగుతుందని శ్రీవాసవి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు గర్రెపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందజేశారు. కార్యక్రమంలో దాతలు రమణమూర్తి, హెచ్‌ఎం ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

తొర్రూరు: కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇటీవల అనేక ప్రమాదాలతో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు మంజూరైనా ఇన్సూరెన్స్ చెక్కులను దయాకర్‌రావు అందించారు. కార్యక్రమంలో నాయకులు పానుగోటి సోమేశ్వర్‌రావు, పసుమర్తి సీతారాములు, మంగళపెల్లి శ్రీనివాస్, తూర్పాటి అంజయ్య, నలమాస ప్రమోద్‌గౌడ్ పాల్గొన్నారు.

టీషర్టుల పంపిణీ

కురవి: వందశాతం పాఠశాలను ప్రగతిబాటలో నడిపిస్తామని బలపాల ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం తేలుకుంట్ల సునీత, దాత డాక్టర్ దేవులపల్లి కేశవరావు అన్నారు. బలపాల గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు దేవులపల్లి కేశవరావు సొంత ఖర్చులతో విద్యార్థులకు టీషర్టులను, పాఠశాలకు ఎల్ఈడీ టీవీని బహూకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, జ్యోతి, రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలి

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ యార్డు పరిధిలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బానోత్ దేవానాయక్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో డంపింగ్ యార్డు లేకపోవడంతో మున్సిపాలిటీ వీధుల నుంచి సేకరించిన చెత్తను బంధం కుంట పరిసరాల్లో వేస్తుండటంతో దుర్గంధం వెదజల్లుతోందన్నారు. దీంతో కుంట సమీపంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఇంగ్లిష్ ఒలింపియాడ్, ఇంగ్లిష్ ఎలాక్యూషన్ కాంపిటీషన్ పరీక్షలు శనివారం నిర్వహించారు. పోటీల్లో ఇంగ్లిష్‌లో మొదటి స్థానంలో జి.కీర్తన, రెండో స్థానంలో కె.మనోజ్ ఉత్తీర్ణత సాధించగా, ఎలాక్యూషన్‌లో మొదటి స్థానంలో జి.కీర్తన, రెండోస్థానంలో జి.చరణ్ ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను హెచ్‌ఎం రెహమాన్ అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు.

జిల్లా యూత్ అధ్యక్షుడిగా మహేష్



మహబూబాబాద్ రూరల్: అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షుడిగా సంద మహేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సింగం మల్లేష్ యాదవ్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

దంతాలపల్లి: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో శనివారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు బీరవెల్లి మహేందర్‌రెడ్డి, ఎంఈఓ శ్రీదేవి, కాంప్లెక్స్ హెచ్‌ఎం వేణుమాధవరెడ్డి పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

బయ్యారం: రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 9న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్‌సభ (ఏఐయూకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య పిలుపునిచ్చారు. బయ్యారంలోని శనివారం డిమాండ్స్ డే వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సూర్యం, యాకయ్య, పూర్ణ, చంద్రయ్య పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

గంగారం: రైతులకు ఎరువులు ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకే విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో గల అగ్రోస్ రైతు సేవా సెంటర్‌లో శనివారం తనిఖీ చేశారు.

వాహనాల తనిఖీ

మహబూబాబాద్ అర్బన్: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని రూరల్ ఏఎస్సై పి.రమేశ్ అన్నారు. మానుకోట మున్సిపల్ పనరిధిలోని ఈదులపూసపల్లి రాళ్లవాగు సమీపంలో రూరల్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాందాస్, సుందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నెల్లికుదురు: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కదిర అనిల్ (35) ఈనెల 1న నర్సంపేటలో తన సొంత పనులపై వెళ్లాడు. రోడ్డుపై నడిచి వెళ్తుండగా వాహనం ఢీకొన్న ప్రమాదంలో గాయపడగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య చందన కుమారుడు, కూతురు ఉన్నారు.

బాలికలను వేధిస్తే చర్యలు

మహబూబాబాద్ అర్బన్: ఆకతాయిలు బాలికలను, యువతులను, మహిళలను వేధిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని షీ టీం ఎస్సై సునంద అన్నారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆరోగ్య మేరీ, సిబ్బంది రోహిణీ, రమేష్, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి



మహబూబాబాద్ రూరల్: విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట పట్టి రైతులకు విద్యుత్ వినియోగం, జాగ్రత్తలు, ప్రమాదాలపై శనివారం అవగాహన కల్పించారు. మహబూబాబాద్ పట్టణ శివారులోని బాబు నాయక్ తండాలో విద్యుత్ శాఖ డీఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగం, ప్రమాదాల నివారణపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి రైతు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ నవ్య, సబ్ ఇంజనీర్ హరీశ్, లైన్ ఇన్‌స్పెక్టర్లు ఖదీర్, దశరథం, లైన్‌మన్లు రమణ, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.